18 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 04 మార్చి 2025 : పేజీలు 8

## బ్యాంకులు రైతులకు
# ఋణ సహకారం అందించాలి

ఆధునిక వ్యవసాయ పెట్టుబడుల కోసం.. భాగస్వామ్యం ఎంతో అవసరం

డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు




2లో



# ఉగాదికైనా.. తీపికబురందేనా..!



## నామినేటెడ్ పదవులపై మళ్లీ ఆశలు!
## మార్చి చివరిలోపు భర్తీ పూర్తి చేస్తామన్న సీఎం చంద్రబాబు
## ఆశావాహుల జాబితా పంపాలని మరోసారి ఎమ్మెల్యేలకు సూచన

**మొదట సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవులన్నీ భర్తీ అన్నారు. లేదు లేదు ఫిబ్రవరి మొదటి వారం లోపు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఇప్పుడు తాజాగా మార్చి చివరిలోపు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కనీసం ఈ సారైనా అధిష్టానం చెప్పిన గడువులోపు పూర్తి చేస్తుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. వాస్తవానికి ఇవిగో.. అవిగో అంటూ ఊరిస్తున్నారు. మూడు నెలలుగా మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ పోస్టులు భర్తీకి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.**

**కడప, మేజర్‌న్యూస్ :** మొదట సంక్రాంతి లోపు నామినేటెడ్ పదవులన్నీ భర్తీ అన్నారు. లేదు లేదు ఫిబ్రవరి మొదటి వారం లోపు పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. ఇప్పుడు తాజాగా మార్చి చివరిలోపు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. కనీసం ఈ సారైనా అధిష్టానం చెప్పిన గడువులోపు పూర్తి చేస్తుందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. వాస్తవానికి ఇవిగో.. అవిగో అంటూ ఊరిస్తున్నారు. మూడు నెలలుగా మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ పోస్టులు భర్తీకి సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి రిజర్వేషన్లు పూర్తిచేసి పంపాలని అటు అధికారులకు ఆదేశాలు అందాయి. ఇటు ఎమ్మెల్యేల నుంచి కూడా ఆశావాహుల జాబితా పంపాలని టీడీపీ అధిష్టానం కోరింది. దీంతో కూటమినేతల్లో సందడి కనిపించింది. కానీ తర్వాత అడుగు ముందుకు పడలేదు. అయితే వారం రోజుల క్రితం సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన ఆశావాహుల్లో ఆశలు రేపుతుంది. ఉగాది పర్వదినం లోపు పదవులు భర్తీ అవుతాయని గట్టి నమ్మకంతో ఉన్నారు. కూటమి మిగతా 2పేజీలో

# ట్రిపుల్ ఐటీలో గెస్ట్ ప్యాకల్టీ ఉద్యోగులు ధర్నా

## జీవో 110 ను వెంటనే అమలుచేయాలి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పని చేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీలకు మినిమం టైం పే స్కేల్ అమలు చేయాలంటూ నినాదాలు చేస్తూ గెస్ట్ ప్యాకల్టీ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. సోమవారం కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇడుపులపాయి ట్రిపుల్ ఐటీలోని అకడమిక్ బ్లాక్ వద్ద గెస్ట్ ప్యాకల్టీ ఉద్యోగులు ధర్నా చేపట్టడం జరిగింది. దీంతో ఎస్ఐ తిరుపాల్ నాయక్ ధర్నా జరిగే ప్రాంతానికి చేరుకొని ధర్నా విరమింప జేయాలని ఉద్యోగులను కోరారు. అలాగే ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్ లు కూడ అకడమిక్ బ్లాక్ వద్దకు చేరుకొని ధర్నా చేస్తున్న గెస్ట్ ప్యాకల్టీలను నచ్చ చెప్పే ప్రయత్నం చేసిన గెస్ట్ ప్యాకల్టీలు వినకుండా బిస్మించి కూర్చోని పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా గెస్ట్ ప్యాకల్టీ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ జీవో నెంబరు 110ని ఆర్జీయూకేటీ అధికారులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడ గౌరవించకుండా గెస్ట్ ప్యాకల్టీ ఉద్యోగులకు ఆర్జీయూకేటీ అధికారులు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గెస్ట్ ప్యాకల్టీ సమస్యలను పలుమార్లు విద్యాశాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదన్నారు. ప్రభుత్వం నుండి సరైన



హామీ వచ్చే వరకు ధర్నాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. 2018లో కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగులుగా ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో 44 మంది పని చేస్తున్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఒక రూపాయి కూడ జీతం పెంచలేదని చెప్పారు. గత ప్రభుత్వం జివో 117 తెచ్చి అమలు చేసిందని చెప్పారు. కొత్త మందికి మాత్రమే ఇంప్లిమెంట్ చేశారని చెప్పారు. ఛాన్సలర్‌తో పాటు వైస్ ఛాన్సలర్, నాలుగు ట్రిపుల్ ఐటీల డైరెక్టర్లుకు కూడ వినతి పత్రం అందజేశామని ఫలితం లేదన్నారు. అధికారులు మినిమం టైంపే స్కేల్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గవర్నిగ్ కౌన్సిల్ అంటూ మాటను దాట వేస్తున్నట్లు మిగతా 2పేజీలో

## అర్జీదారులకు నాణ్యమైన
# పరిష్కారం చూపాలి

### అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు
### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను మిగతా 2పేజీలో

# ట్రిపుల్ ఐటీలో గెస్ట్ ప్యాకల్టీ ఉద్యోగులు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)




చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన గవర్నిగ్ కౌన్సిల్ కు ప్రిన్సిపాల్ సెక్రటరీ రాలేదంటూ ఎంత దౌర్భాగ్యస్థితి ఉందో అర్ధం అవుతుందని తెలిపారు. 2018 నుండి రూ 25 వేల జీతంతో పని చేస్తున్నట్లు చెప్పారు. నిత్యావసర వస్తువులు అగ్గి గుండంలా పెరుగుతున్నాయి తప్ప మా జీతాలు మాత్రం పెరగడం లేదని వాపోయారు. 2018 లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు పొందినట్లు చెప్పారు. యూనివర్సిటీ ఉన్నతాధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అరోపించారు. తప్పుడు సమాచారం తీసుకొని మా వెనుక వచ్చిన ఉద్యోగులకు జీతాలు పెంచడం జరిగిందని చెప్పారు. కాంట్రాక్టు గెస్ట్ ప్యాకల్టీ సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు డైరెక్టర్ కుమార స్వామి గుప్తా తెలిపారు. కన్వర్షన్స్ కోసం గవర్నిగ్ కౌన్సిల్ లో పెట్టాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. గవర్నిగ్ కౌన్సిల్ నిర్ణయం ప్రకారం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. కళాశాల వరకు నిర్ణయం తీసుకొనేందుకు వీలు పడదని చెప్పారు. అంతవరకు వేచి ఉండాలని చెప్పారు.

# వైవీయూ ఉత్సాహంగా క్రీడాపోటీలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయ కాలేజ్ డే, ఫౌండేషన్ డే సందర్భంగా కళాశాల అంతర విభాగ క్రీడా పోటీలలో భాగంగా సోమవారం జరిగిన విద్యార్థుల క్రికెట్ ఫైనల్ పోటీలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ ప్రారంభించారు. ఈ పోటీలలో ఎర్త్ సైన్స్, బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్ జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది, ద్వితీయ స్థానం మేనేజ్మెంట్ స్టడీస్ (ఎంబీఏ) జట్టు నిలిచింది. నాన్ టీచింగ్ ఫైనల్ మ్యాచ్లో గ్రీన్ కింగ్స్ లెవెన్ జట్టు విజయం సాధించారు వేమన వారియర్స్ రెండవ స్థానంలో నిలిచారు విజేతలను రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి పద్మా, క్రీడా బోర్డు కార్యదర్శి, వ్యాయామ విద్యా, క్రీడ శాస్త్రాల విభాగాధిపతి డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి విజేతలను అభినందించారు.

## అర్జీదారులకు నాణ్యమైన
# పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారి నే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, జడ్పి సీఈవో ఓబులమ్మ పిజిఆర్ఎస్ దరకాస్తు లపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో పెద్దముడియం మండలం బోడితిప్పన పాడు గ్రామానికి చెందిన గోరక రిచర్డ్ తమ మండలంలో ఆదాయ ధృవీకరణ పత్రంలో ఆది ఆంధ్ర క్రిస్టియన్ ప్రకారం మంజూరు చేయాలని అభ్యర్తించారు. చింతకొమ్మదిన్నె మండలంకు చెందిన పి. రబియా కమలాపురం పాలిటెక్నిక్ కాలేజీ నందు ఔట్ సోర్సింగ్ క్రింద జూనియర్ అసిస్టెంట్ పోస్టులో నియామకం చేయాలని కోరారు. ముద్దనూరు మండలం, పెనికేలపాడు గ్రామానికి చెందిన అంగల్లగుత్తి గంగులమ్మ తనకు వితంతు పెన్షన్ ఇప్పించాలని అభ్యర్తించారు. కడప నకాశ్ కాపువీధి కి చెందిన డి. వరలక్ష్మి ఇంటి పరిసరాలలో జంగిల్ క్లీయరెన్సు చేయించాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, జడ్పి సీఈవో ఓబులమ్మ, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఎస్డీసి వెంకటపతి, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది కైనా.. తీపి కబురందేనా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నామినేటెడ్ పోస్టుల కోసం ఆశావాహులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కొన్ని ముఖ్యమైన కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మూడు, నాలుగు జాబితాలు విడుదల చేసి పలువురు నేతలకు పదవులు కట్టబెట్టింది. ఇవన్నీ రాష్ట్రస్థాయి పదవులే. ఫలితంగా కింది స్థాయి నేతలకు పెద్దగా అవకాశం దక్కలేదు. దీంతో టీడీపీతోపాటు కూటమిలోని జనసేన, బీజేపీ క్యాడర్లో అసంతృప్తి కనిపిస్తోంది. తా ము పార్టీ కోసం పనిచేసినా సరైన గుర్తింపు దక్కలేదని మండల స్థాయి నేతలు మథనపడుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మార్కెట్ కమిటీ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. మొదట జనవరి చివరి లోపు వీటిని భర్తీ చేయాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం జరిగింది. వీటిని భర్తీ చేయడం ద్వారా ఒక్కో జిల్లాలో 100 నుంచి 150 మందికి చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ పోస్టులను కట్టబెట్టవచ్చని అధినేత భావించారు. అందులో భాగంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని 2024 డిసెంబరు 10నే జిల్లా కలెక్టర్లు, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం మార్కెట్ యార్డు చైర్మన్, డైరెక్టర్ల నియామకాల్లో ఎస్టీలకు 6 శాతం, ఎస్సీలకు 15 శాతం, బీసీలకు 29 శాతం రిజర్వేషన్ కల్పించాలి. మిగిలిన పదవులు ఓపన్ కేటగిరి (ఓసీ)లో భర్తీ చేయాల్సి ఉంటుంది. మొత్తం స్థానాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. అయితే ఎమ్మెల్యేలు రిజర్వేషన్ల ప్రక్రియను వ్యతిరే కిస్తున్నారు.

**ఎమ్మెల్యేల సిఫార్సుకే ప్రాధాన్యత..**

వాస్తవానికి మార్కెట్ యార్డ్ కమిటీ పోస్టులు, సహకార సొసైటీల నియామకానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యేల సిఫార్సులకే ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా సీఎం చంద్రబాబు స్పష్టమైన సంకేతా లు ఇచ్చారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఎవరిని సూచిస్తే వారికే ఆయా పదవులు కట్టబెట్టనున్నారు. వారి ప్రతిపాదనలే ఫైనల్ అని చెప్పవచ్చు. తద్వారా క్షేత్రస్థాయిల్లో పార్టీ పటిష్టం చేసుకొవచ్చని టీడీపీ అధినేత భావిస్తున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన ప్రతి పాదనలను పరిశీలించి ఖరారు చేసే బాధ్యతను ఇన్చార్జిమంత్రులకు అప్పగించారు. ఇప్పటికే మంత్రులు నేరుగా ఎమ్మెల్యేలతో మాట్లాడి జాబితా పంపాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో సమస్య ప్రారంభమైంది. రిజర్వేషన్లు అమలు చేస్తే తాము ఖరారు చేసిన వారికి పదవులు దక్కే అవకాశం లేదని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. కీలకమైన మార్కెట్ కమిటీలు రిజర్వేషన్లో భాగంగా మహిళ, ఎస్టీ, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాల కేటాయిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఎమ్మెల్యేలు వాపోతున్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా తాము సూచించిన వారినే మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ ఛైర్మెన్ లుగా ఎంపిక చేయాలని పట్టుబడుతున్నారు. దీంతో సమస్య పరిష్కారం కావడం లేదు.

**జాబితాలు ఇవ్వాలని మరోసారి సీఎం ఆదేశం..**

మార్కెట్ కమిటీల పదవులన్నీ ఈ పాటికే భర్తీ చేయాలని భావించినా అది సాధ్యం కాలేదు. దీంతో ఫిబ్రవరి మొదటి వారంలోపు పూర్తి చేస్తారని కూటమి అగ్రనేతలు చెబుతూ వచ్చారు. ఆ గడువు కాస్త దాటిపోయింది. ఇప్పటికీ ఎమ్మెల్యేలు ప్రతిపాదనలు పంపకపోవడం, రిజర్వేషన్లను అంగీకరించకపోవడంతో మార్కెట్ కమిటీ పదవుల భర్తీ అడుగు ముందుకు పడలేదు. తాజాగా వారం రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యేలందరూ త్వరితగతిన ప్రతిపాదనలు పంపాలని మరోసారి సూచించారు. మార్చి చివరి లోపు పదవులను భర్తీ చేస్తామని స్వయంగా ప్రకటించారు. దీంతో ఆశావాహుల్లో ఆనందం కనిపిస్తోంది. ఉగాది పర్వదినంలో పైనా పదవులను భర్తీ చేస్తే సంతోషించే తగ్గ పరిణామం అని తెలుగు తమ్ముళ్లు స్పష్టం చేస్తున్నారు. అయితే ఏవో కారణాలతో మరోసారి వాయిదా వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# బ్యాంకులు రైతులకు ఋణ సహకారం అందించాలి

**కడప, మేజర్‌న్యూస్ :** వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను అవసరమైన పెట్టుబడుల కోసం రైతులకు ఋణ సహకారం అందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను.. వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత ధృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనిచ్చి.. జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులకు మంచి ఆదరణ లభిస్తుందని.. ఎలాంటి హానికరం లేని నేచురల్ ఫార్మింగ్ ద్వారా వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. ఆ సందర్భంగా.. రాజస్థాన్ రాష్ట్రంలోని ఓ కుగ్రామంలో అధునాతన సాంకేతికతను జోడించి.. సహజ పద్ధతుల్లో వ్యవసాయ సాగును చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్ని గడిస్తున్న... రైతుల విజయ గాధను ఆన్ లైన్ ద్వారా ప్రదర్శించి ఆ దిశగా.. జిల్లా రైతులను ప్రోత్సహించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 డిసెంబర్ 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,939 కోట్లకు గాను.. రూ.17,471 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 97.39% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యుబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ పిడీలు ఆనంద్ నాయక్, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి బ్రిటిష్ కాలం నాటి తూర్పు బావి..!

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత మామిళ్ల పల్లెకు తూర్పు వైపున బ్రిటిష్ కాలం నాటి బావిని వెలుగులోకి తెచ్చినట్లు రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ సోమవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మాట్లాడుతూ మైదుకూరు మున్సిపాలిటీలోని 1905 బ్రిటిష్ సర్వే మ్యాప్ ఆధారంగా ఈ బావి1268 సర్వేనెంబర్లో ఉన్నట్లు చెప్పారు. ఆనాటి కాలంలోని పిచ్చపాడు గ్రామం (చాపాడు మండలం)లో 400 కుటుంబాలు ఉండేవని వాటిలో ఎక్కువగా కాల్వ, కోనేటి, కాట్రగడ్డ,, మామిళ్ళపల్లె, పిచ్చపాటి అను ఇంటి పేరు కల బ్రాహ్మణులు నివసించేవారన్నారు. దీంతో పిచ్చపాడు గ్రామాన్ని బ్రాహ్మణ అగ్రహారంగా పిలిచేవారు. ఈ బ్రాహ్మణులు పాత మామిళ్ళపల్లెలో కూడా నివసించేవారని చెబుతున్నారు. పాతమామిళ్ళ పల్లెకు చెందిన కాల్వ బ్రాహ్మణులు కర్ణాలుగా పని చేసే సమయంలో ఈ బావిని నిర్మించారని చెప్పారు. బావి గుండ్రంగా, చిన్నదిగా ఉందని అన్నారు. బావి ఎటు చూసినా 12 అడుగుల కటకం ఉంటుందని తెలిపారు. బావికి కుడి వైపు మెట్లు ఉన్నాయని వెల్లడించారు. ఈ బావిలోని నీటిని కపిలాల ద్వారా ఆకాలంలో నాలుగు ఎకరాల వ్యవసాయ భూమిని సాగు చేసే వారన్నారు. తాగు నీటి అవసరాలకు ఈ బావి నీటిని ఉపయోగించేవారని వివరించారు. బ్రిటీష్ కాలం నాటి ఈ బావి గురించిన సమాచారం తనకు తెలిసేందుకు పాత మామిళ్ల పల్లెకు చెందిన కృషివలుడు, కర్షకరత్న, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పందిటి క్రిష్ణమూర్తి , జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోశెట్టి రామ్మోహన్, శ్రీ నగరం రాఘవ సహకరించారని చెప్పారు.



# కిడ్నీ బాధితునికీ పెన్షన్ అందిస్తున్న టీడీపి మండల నాయకులు బాలిరెడ్డి

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కలసపాడుకు చెందిన కిడ్నీ బాధితుడు నరేంద్ర అనే యువకుడు గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఏ ఒక్కరు పట్టించుకోక పోవడంతో బాధితుడు నిరాశతో ఇక నాకు ఎవరు సహాయం చేయరా అన్న ఆలోచనలో పడినటువంటి నరేంద్రను టిడిపి మండల నాయకుడు పామూరి బాలిరెడ్డి అధికారులతో మాట్లాడి కిడ్నీ బాధితుని కుటుంబానికి ఆదరణగా నిలచి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు పామూరి బాలిరెడ్డి మరి కొంత మంది తెలుగు యువత ఇచ్చిన సమాచారం మేరకు కిడ్నీ బాధితుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఇటీవల ప్రభుత్వ అధికారులతో సంప్రదించి బాధ్యతగా నరేంద్రను ఆదరించి అభిమానంతో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి యువకునికి తెలుగుదేశంపార్టీ అండదండలున్నాయని మార్చి



నెలకే పెన్షన్ మంజూరు చేయించి బాధితుని కుటుంబానికి భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని బాలిరెడ్డి మండల టిడిపి నాయకులకు నియోజకవర్గ పెద్దలకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన పేదవారికి న్యాయం చేస్తాం : సి.పి.ఐ. ప్రతినిధి బృందంనకు ఆర్డీవో హామీ

**గోపవరం మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ. ఎస్టీ. బీసీ. ముస్లిం మైనార్టీ వర్గాలకు చెందిన నిరుపేదలు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లేక పొట్ట చేత పట్టుకుని కుటుంబంతో సహా పట్టణ ప్రాంతాలకు వలస వచ్చి పట్టణంలో కూలి పనులు చేసుకుంటూ బద్వేలు పట్టణం రూరల్ పరిధిలో ఉన్న పీపీ కుంట. సి. కొత్తపల్లి. బాకరాపేట. ల నందు ప్రభుత్వ భూముల నందు పూరి గుడిసెలు. నివాస గృహాలు. ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న పేద ప్రజలకు ఉన్న చోటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి గాలి చంద్ర. ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీఓ కార్యాలయం నందు సిపిఐ ప్రతినిధుల బృందం బద్వేల్ ఆర్డీఓ పి. చంద్రమోహన్ కు వినతిపత్రం అందించారు, ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బద్వేల్ పట్టణం మరియు రూరల్ పరిధిలో ప్రభుత్వ స్థలాలు నందు నివాసాలు ఉన్న ప్రాంతాలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలిస్తానని అర్హులైన పేదలకు న్యాయం చేయడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని తెలిపారు. నివాస గృహాలకు అనువైన స్థలం అయి ఉంటే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అధికారులు ప్రతి గృహాన్ని సందర్శించి పూర్తిస్థాయిలో విచారించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.




గత 11 రోజులు గా పి.పి.కుంట. సి. కొత్తపల్లి. భాకరాపేట. ప్రాంతాల నందు ఉన్న నివాసితులు తమ ఆరోగ్యాలను సైతం పణంగా పెట్టి 11 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారని వీరికి బాసటగా ప్రభుత్వం నిలబడి న్యాయం చేయాలని సిపిఐ ప్రతినిధి బృందం కోరింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్. పి.చంద్రశేఖర్. పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు. రూరల్ కార్యదర్శి ఎన్. ఇమ్మానుయేల్. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. రవికుమార్.చెన్నయ్య. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. విజయలక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన : డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి





**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పీహెచ్సీ మెడికల్ అధికారి డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి అన్నారు ఈరోజు స్థానిక ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగరెట్, గుట్కా డ్రగ్స్ వీటి వలన ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి వివరించారు ఎవరికైనా సిగరెట్ సమస్య ఉంటే ఇప్పుడే దానిని నిర్మూలించాలని లేనిపక్షంలో మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటారని తెలిపారు. భవిష్యత్తు లేకుండా తల్లిదండ్రులకు నిరాశ మిగిలిస్తారని అన్నారు. మాదగద్రవ్యాలకు దూరంగా ఉంటే మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకున్నట్లు అవుతుందని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిగా చదువుకొని మంచి జీవితాన్ని పుచ్చుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్, సూపర్వైజర్ ఓబులేసు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీ పదవ తరగతి హాల్ టికెట్ విడుదల

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి హాల్ టికెట్లను విడుదల చేసిన ప్రభుత్వం పదవ తరగతి పరీక్ష హాల్ టికెట్లను మధ్యాహ్నం రెండు గంటల నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చునని పాఠశాల లాగిన్ ద్వారా అధికారిక bse.ap.gov.inలో హాల్ టికెట్లను పొందవచ్చునన్నారు. అలాగే మనమిత్ర ప్రభుత్వ వాట్సప్ సేవ9552300009 ద్వారా హాల్ టికెట్లు పొందవచ్చునని పరీక్ష రాసే విద్యార్థులకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

# బహిరంగ చర్చకు సవాల్ ..

## జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాజీ సైనిక బోర్డు మెంబర్ కె.వి.రావు



**కడప, మేజర్‌న్యూస్ :** అసత్యపు ఆరోపణలను చేసి నా వ్యక్తిగత ప్రతిష్టను,మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రతిష్టను దెబ్బతీయ్యడం నా పైన నిందలు వేయడం బాగాలేదు. మీ దగ్గర ఆధారాలు ఉంటే జిల్లా మాజీ సైనిక పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు "జెడ్ ఫిలిప్స్" ను బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసురుతున్నట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు వివిధ సంఘాలతో పాటు, జిల్లాస్థాయి నుంచి జాతీయస్థాయి సంఘాలలో, వివిధ హొదాలలో పని చేయడం జరిగిందని, ఆధారాలతో సహా ఉన్నాయని తెలిపారు. వివిధ ఆరోపణలను ఖండిస్తూ ఆధారాలతో సహా మీ దగ్గర ఉంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగంగా చర్చకు సిద్ధమన్నారు. బహిరంగ చర్చల్లో రాజకీయ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, వివిధ పత్రిక విలేకరుల సమావేశంలో నేను చేసిన అభివృద్ధి పనుల గురించి ఆధారాలతో సహా నిరూపించగలను, నేను చేసిన తప్పులు నీ వద్ద ఉంటే ఆధారాలతో సహా చూపించగలరని తెలిపారు. సైనిక సంక్షేమ భవనం ఎదురుగా ఉన్నటువంటి ఆ స్థలాన్ని జెడ్ ఫిలిప్స్ స్వాధీన పరుచుకునేందుకే ప్రయత్నిస్తున్నాడని ఆ స్థలానికి అతని యొక్క సంఘానికి ఎలాంటి సంబంధం లేదని అది కేవలము సైనిక సంక్షేమ శాఖకు మాత్రమే చెందినది ప్రభుత్వ అధికారులు సమర్ధ విచారణ జరిపి తహసిల్దార్ ఇచ్చిన ప్రొసిడింగ్ ఆర్డర్ ను రద్దు పరచి వెంటనే ఆ స్థలాన్ని సైనిక సంక్షేమ శాఖకు అప్పగించవలసిందిగా కోరుతున్నానని తెలిపారు. మాజీ సైనిక కుటుంబాల కోసం అహర్నిశలు కష్టపడుతుంటే చూసి ఓర్వలేక నాపైన తప్పుడు ఆరోపణలతో బురద చల్లుతున్నారని అసత్య ఆరోపణలకు సాక్ష్యంగా ఆధార పత్రాలను తీసుకొచ్చి స్థలాన్ని నిర్ధారించి బహిరంగంగా చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. "సైనిక ఆరాం గర్" విశ్రాంతి భవనం నిర్మాణ ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించి వారి మనసుల్లో స్థానాన్ని ఏర్పరుచుకోవాలి తప్ప ప్రైవేట్ అసోసియేషన్‌లకు ఆ స్థలాన్ని ఎలా కేటాయిస్తారని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విశ్రాంతి భవనాన్ని స్థాపించేంతవరకు నాపై ఎన్ని ఆరోపణలు వచ్చినా వదిలిపెట్టే సమస్య లేదని తెలిపారు.

# పైపులను పనులలో నాణ్యతకు తిలోదకాలు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో కొనసాగుతున్న తాగునీటి పైపులను పనులలో నాణ్యత ప్రమాణాలు లోపించాయని పట్టణ వాసులు గగ్గోలు పెడుతున్నారు తాజాగా ఎర్రగుంట్ల నగర పంచాయతీకి సంబంధించి సుమారు రూ.3 కోట్ల తో పైపులను వ్యవస్థ మంజూరి అయినా విషయం విధితమే అందులో భాగంగా సుమారు రూ.27 లక్షలతో వినాయక నగర్ చేపల బజారు ప్రాంతాలలో కొత్త పైపులను పనులు చేపట్టారు. సదురు కాంట్రాక్టర్ పనిని యుద్ధ ప్రాతికన పూర్తి చేయాలన్న భావనతో నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పైపులను కోసం తగిన గోతిలో ఇసుకను తప్పనిసరిగా వేయాల్సి ఉంటుంది కానీ సదరు కాంట్రాక్టర్ కొన్నిచోట్ల ఇసుక లేకుండానే పైపులైను ను త్రవ్విన మట్టితోనే పూడ్చుడం మరి కొన్ని చోట్ల అరకొరాగా ఇసుకను వేయడం జరుగుతోంది. కాంట్రాక్ట్ నియమ నిబంధనల మేరకు గుంత వెడల్పు లోతు ఆ కొలతలు ఉంటాయి నిజానికి ఇలాంటి నియమ నిబంధనల ను ఇక్కడ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. పైపులను పనులను ఎలా పడితే అలా పూర్తి చేయడం ద్వారా సమీప భవిష్యత్తులో నే పైపులై నీటి ప్రవాహ ధాటికి దెబ్బతినే అవకాశాలు ఉంటాయని పలువురు గుర్తు చేస్తున్నారు. పనులు కొనసాగుతున్న సమయంలో పర్యవేక్షించాల్సిన పురపాలక అధికారులు కనిపించకపోవడం గమనార్హం. పురపాలక పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నాణ్యత పై దృష్టి సారించాల్సిన పాలకులు కనిపించకపోవడం శోచనీయం. నాణ్యత ప్రమాణాల విషయంలో లోపాలపై మున్సిపల్ కమిషనర్ శేష ఫణి వివరణ కోరగ. సంఘటన స్థలానికి ఏఈ పంపించి పైపులైన్ పనుల నాణ్యత పై పరిశీలింప చేస్తాం అన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత విషయంపై రాజీ లేదన్నారు.

# బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం

## జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప, మేజర్‌న్యూస్ :** బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ , ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్ లో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలలో భాగంగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ "బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్" గా తీర్చిదిద్దుతాం అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం మరియు నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ , ఆరోగ్యం మరియు అభివృద్ధి కి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందని అన్నారు. అందుకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తాను, నా కుటుంబం, నా పరిసరాలు, నా గ్రామం మరియు సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూస్తాను, బాల్య వివాహం జరగడానికిచేసిన ఏ ప్రయత్నమైనా



పంచాయతీ మరియు ప్రభుత్వ అధికారులకు తెలియపరుస్తాను, బాలల విద్య మరియు భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను మరియు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి మద్దతు ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి శ్రీలక్ష్మి, జడ్పి సీఈవో ఓబులమ్మ, డిఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



**మైదుకూరు,మేజర్‌న్యూస్ :** మైదుకూరు మునిసిపాలిటీ, ఇందిరమ్మ కాలనీకి చెందిన రజకుడు శంకారం గుర్రప్ప (32) ఇటీవల బట్టలు వుతుకుతూ.. మైదుకూరు ఎర్ర చెరువు వద్ద ఆకస్మికంగా మృతిచెందాడు. గుర్రప్ప మృతితో ఆ నిరుపేద కుటుంబం జీవనాధారం కోల్పోయింది. పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నెలరోజులకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పసుపులేటి వినోద్, ఇందిరమ్మ కాలనీ ఆర్.ఎం.పి వైద్యులు గాలితొట్టి వెంకటేశ్వర్లు, మధుబాబు, మల్లికార్జున, షేక్ అలీ, గోవిందాయపల్లె వంశీ, ధిరసంతు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## చాలా రోజులు ప్రభుత్వాన్ని కొనసాగించలేరు

## కమలాపురం వైసిపి ఇంచార్జ్ నరేన్ రామాంజులరెడ్డి..

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వాన్ని చాలా రోజులు కొనసాగించ లేరు ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని కమలాపురం వైసిపి ఇంచార్జ్ నరేన్ రామాంజుల రెడ్డి అన్నారు , సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ నిరాశపరిచిందని ఈ ప్రభుత్వం చాలా రోజులు కొనసాగలేదని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని ఆయన తెలిపారు, కూటమి ప్రభుత్వం చెప్పిన గ్యారెంటీలు కాస్త బూరడీలుగా మారాయనారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిలో కోతలు విధించారనారు. కూటమి ప్రభుత్వంలో ఎవరు మాట్లాడిన గత ప్రభుత్వం పరిపాలనలో ఏపీ దివాలా తీసిందని మాట్లాడే నాయకులు ఇప్పుడు మళ్లీ అప్పులు తీసుకొని వచ్చి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తామని చెప్పుతున్న ఈ కూటమి పాలకులకు అప్పులు చేస్తే రాష్ట్రం దివాలా తీయదా అని ప్రశ్నించారు వైసిపి పరిపాలనలో రాష్ట్రాన్ని దివాలా తీస్తే అప్పులు ఎవరు ఇస్తారు ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్ మూడువేల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టారని రాష్ట్రం దివాలా తీసి ఉంటే బడ్జెట్ తగ్గాలి కదా అని ప్రశ్నించారు. కూటమి పాలకులు ప్రజలపై ఎలాంటి భారం వేయమని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని ఇప్పుడు బడ్జెట్ లో చూస్తే అన్నిట్లో పనుల భారం ఖాయమని చెప్పారు. ప్రతి వస్తువు పై పన్నులు వేయడంతో పాటు కొత్తగా రోడ్లపై టోల్ గేట్లు పెడతామన్నారని తెలిపారు అధికారంలోకి వచ్చాక పెన్షన్లకు పెంచామని ఆర్భాటంగా ప్రకటించారు. తీరా బడ్జెట్ లో చూస్తే పెన్షన్లలో కోతలు తప్పవని ప్రజలకు అర్థమైంది అన్నారు కొత్తగా పెన్షన్ల కోసం వేల దరఖాస్తులు వచ్చాయి. అంటే లక్షల్లో కోతలు విధించే వేళల్లో కొత్త పింఛన్లు ఇచ్చి పేదలకు అన్యాయం చేయబోతున్నారని తెలిపారు, కూటమి ప్రభుత్వం ఆత్రంలో రాష్ట్ర మహిళలకు అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని చెప్పారని 18 సంవత్సరాల నుండి నా ప్రతి మహిళకు 1500 రూపాయలు అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారని డ్వాక్రా మహిళలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఉన్నారని ఈ బడ్జెట్ లో అవి ఏమీ కనిపించలేదని తీరా చూస్తే తల్లికి వందనానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు తగ్గించి పంగనామాలు పెడుతున్నారని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్లో రైతులకు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు ఇవ్వాలని మనసుంటేమార్గం ఉంటుందని ఆయనతెలిపారు. కానీ ప్రజలకు మేలు చేయాలని ఆలోచన ఈ కుటుంబ ప్రభుత్వానికి లేదన్నారు. స్కిన్



సెన్షస్ అని గొప్పగా చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ ఈ బడ్జెట్ లో రూపాయి కేటాయించలేక పోయారన్నారు అదేవిధంగా సనాతన ధర్మం అన్నాడు ఆ బోర్డుకు రూపాయి కేటాయించలేదనారు . రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు మొత్తం జీరో అయితే ఇది బాహుబలి బడ్జెట్ ఎలా అవుతుందనారు ఈ బడ్జెట్ ప్రజలకు మేలు జరుగుతుందా అని ప్రజల్లోకి వెళ్లి అడిగే దమ్ము ధైర్యం ఈ కూటమి ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు కూటమి ప్రభుత్వమే గారడీలో పేరడీలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారనారు నేను విన్నాను నేను ఉన్నాను అంటూ ఎలక్షన్లకు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి. ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అన్ని పథకాలు ప్రజల కు అందించారని ఆయన తెలిపారు గతంలో ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం మంచిదంటారా.. ఇలా గారిడి చేసే ప్రభుత్వం మంచిదంటారా ప్రజలే నిర్ణయించుకోవాలని. ఏది మంచి ప్రభుత్వం ఏది ముంచే ప్రభుత్వమో ప్రజలే తెలుసుకోవాలని ఆయన తెలిపారు పోసాని కృష్ణమురళి అరెస్ట్ రాజకీయ కక్షయ అని 2022లో అన్న మాటలకు 2025లో కేసులు పెట్టడం ఇంతవరకు సమజసమో అలాగే ఒక సీఐ స్థాయిలో ఉన్న వ్యక్తి నాటకాలు ఆడుతున్న అనడం సమజసం కాదని ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షయ అని ఆయన తెలిపారు అదేవిధంగా రంజాన్ నెల ప్రారంభమైందని భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేపడతారని వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తమారెడ్డి ప్రసాద్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మస్తానయ్య చెన్నకేశవరెడ్డి ఇస్మాయిల్ మోహన్ రెడ్డి మహమ్మద్ సాదిక్ రాజుపాలెం జగన్మోహన్ రెడ్డి గంగాధర్ రెడ్డి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జామియా మసీదులోఘనంగా ఇఫ్తార్ విందు

## భక్తులకు బిరియాని, పండ్ల రసాలు పంపిణీ



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదులో ఆదివారం పవిత్ర రంజాన్ మాసం యొక్క ఉపవాస దీక్షలు ఘనంగా ప్రారంభించి నట్లు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ సాదిక్ భాషా ఖాద్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 06: 30 గంటలకు ఉపవాస దీక్ష సందర్భంగా రంజాన్ పండుగ ఉపవాస దీక్ష ఆచరించిన ముస్లిం సోదరులు, చిన్నారులు, పెద్దలకు అందరికీ చికెన్ బిర్యానీ, పండ్ల రసాలు మరియు పండ్లు, చల్లటి త్రాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ఉపవాస దీక్ష పాటించిన భక్తులు సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత ఉపవాస దీక్ష వదిలారు. ఈ కార్యక్రమంలో గురువులు, జామియామసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ షామిర్ భాష, ఖాదర్ వల్లి, మదర్ భాష, హాఫీస్, బాబుల్ ఖాన్, ముస్లిం సోదరులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భార్యను హత్యచేసిన భర్త

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం, గంగనపల్లి పంచాయతీలోని హరిజన వాడ కు చెందిన నాగులు గారి సుబ్బరాయుడు తన భార్య లూర్ద్ మేరీ ని (వయసు 52)) మద్యం మత్తులో విచక్షణారహితంగా కొట్టడం వల్ల గాయపడి చనిపోయిందని పోలీసు వారి సమాచారం. విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి కడప రూరల్ సీఐ చల్లని దొర, మరియు ఎస్ఐ. మధుసూదన్ రెడ్డి చేరుకొని విచారణ చేపడుతున్నారు.



సూర్య www.suryaa.com
మంగళవారం 04 మార్చి 2025

# గౌస్ పీర్ చేస్తున్న 36 గంటల నిరాహార దీక్షకు విజయజ్యోతి సంఘీభావం




కడప సిటీ మేజర్ న్యూస్ కడపలోని పాత రిమ్స్ వద్ద వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా 36 గంటల నిరాహార దీక్ష చేపట్టిన గౌస్ పీర్‌కు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, వక్ఫ్ చట్ట సవరణ అనైతికమని, కాంగ్రెస్ పార్టీ దీనికి తీవ్రంగా వ్యతిరేకమని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె వక్ఫ్ చట్ట చరిత్రను సూత్రప్రాయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు టీ.కే. అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, ఖాదర్ ఖాన్, హరిప్రసాద్, సిరాజుద్దీన్, ముబారక్, ఎం. మోయినుద్దీన్, సంజయ్ కాంత, శ్యామలమ్మ, గంగయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హొటల్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి..!

## తనిఖీల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని గుర్తిస్తే చర్యలు : మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి





బద్వేల్ మేజర్ న్యూస్ .బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో పలు హొటళ్ళు యజమానులు ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని నిషేధించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం పట్టణ ంలోని హొటలను తనఖీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హొటల్ నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడరాదని ఇప్పటికే పలు మార్లు తెలియజేసినప్పటికి ఇంకా కొంతమంది నిర్వాహకులుఇడ్లీలు చేసేప్పుడు ఇడ్లీ పాత్రలలో ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించి ఉడకబెడుతున్నారని సమాచారం రావడంతో కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో పట్టణంలోని ప్రభావం తనిఖీ చేశారు. హొటల్ నిర్వాహకులు ప్రజల ఆరోగ్య లను దృష్టిలో ఉంచుకొని వ్యాపారాలు సజావుగా చేసుకోవాలని ఆయన నిర్వాహకులను కోరారు.కలర్ ప్లాస్టిక్ కవర్ లతో పార్సిల్ చేయడం వలన అన్నం కూడా రంగు మారుతుందని పిర్యాదులు వస్తున్నాయి అని ప్లాస్టిక్ ను ఉపయోగించి ఇడ్లీ లు ఉడకబెట్టడం, వేడి వేడి పదార్థాలు పార్సిల్ చేయడం వలన ప్లాస్టిక్ కరిగి క్యాన్సర్ కారక రసాయనాలు ఇడ్లీలు,కర్రీస్ వంటి తిను బండరాలలోలోనికి చేరడంతో క్యాన్సర్, మెదడు, నరాలకు సంబందించిన అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ప్లాస్టిక్‌పేపర్ ను ఉపయోగించి ఇడ్లీ లు ఉడకబెట్టడం, వేడి పదార్థాలు ప్లాస్టిక్ కవర్లలో పార్సిల్ చేయడం వలన ప్లాస్టిక్ కరిగి క్యాన్సర్ కారక రసాయనాలు ఇడ్లీలు, కర్రీస్ వంటి తిను బండరాలలో లోనికి చేరడంతో క్యాన్సర్, మెదడు,నరాలకు సంబందించిన అనారోగ్య సమస్యలు వస్తా యన్నారు. తినుబండారాలకు ప్లేట్ల నందు ప్లాస్టిక్ పేపర్ ఉపయోగిస్తు న్నారని, పార్సెల్‌కి ప్లాస్టిక్ కవర్స్ బదులు తప్పకుండా విస్తరాకులు గానీ ,అరటి ఆకులు గాని వాడలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే మూడవ శనివారం ప్లాస్టిక్ నియంత్రణ పైన దృష్టి పెట్టి శానిటేషన్ తో పాటు ప్లాస్టిక్ బ్యాన్ గురించి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పోరుమామిళ్ళ రోడ్డు నందు కొన్ని టిఫిన్ హొటళ్ళు తనఖీ చేయగా ఒక హొటల్ నందు ప్లాస్టిక్ కవర్‌లు ఉపయోగించి ఇడ్లీలు తయారు చేయడం గమనించి జరిమానా విధించామన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచారుప్లాస్టిక్‌ను నిషేధించి ఆకులను వినియోగించాలన్నారు. శానిటేషన్ సెక్రెటరీలు తమ పరిదిలోని హొటళ్ళు తరచుగా తనఖీలు చేస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ , శానిటేషన్ సెక్రెటరీలు ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలు

## పులివెందుల వైఎస్ఆర్సిపి దివ్యాంగుల అధ్యక్షుడు చాగలేటి భాస్కర్



లింగాల మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గంలోని దివ్యాం గులకు పూర్తి ఉచితంగా జైపూర్ కుత్రిమ అవయవాలను అందిస్తున్నామని వైఎస్ఆర్సిపి పులివెందుల దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్ తెలియజేశారు. ది చేంజ్ మేకర్స్ స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో మార్చి 7, 8, 9 తేదీలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అన్నారు. మూడు రోజులు పాటు విజయవాడ వన్‌టౌన్ సి వి రెడ్డి హాలులో ఏర్పాటు చేసే ఈ క్యాంపులో ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్లు చేతులు పూర్తి ఉచితంగా సుమారు 400 మందికి అమరుస్తారని వారు తెలిపారు. అవసరం ఉన్న దివ్యాంగులు వారి వైఖ్యాల ధ్రువీకరణ పత్రం పేరు ఊరు వివరాలు వాట్సప్ చేసి ఎన్రోల్ చేసుకోగలరని వారు కోరారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను 9440727042, నెంబర్ కు వాట్సప్ చేయాలని చాగలేటి భాస్కర్ వివరించారు.

# ఏకపక్ష వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించండి

## 36 గంటల దీక్షలకు ఆప్‌కి ఆవాజ్ సంపూర్ణ మద్దతు

## ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ భాష




కడప మేజర్ న్యూస్ కేంద్ర ప్రభుత్వం చేసిన 2024 వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ చేస్తున్న 36 గంటల దీక్షలకు ఆప్ కి ఆవాజ్ సోమవారం కడప పాత రిమ్స్ వద్ద ఉన్న ఇందిరమ్మ విగ్రహం వద్ద చేస్తున్న దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆప్ కి అవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ భాష మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి అని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం చేసుకోకూడదు అని అనడం అంటే ఆక్రమణదారులను రక్షణ కల్పించడమే తప్ప మరొకటి కాదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టం చేయడమే అన్నారు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ బిల్లుని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని పార్లమెంటులో టిడిపి ఎంపీలు వ్యతిరేకిం చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మైనార్టీలకు రక్షణగా మన ఆస్తులను కాపాడుకోవడం కోసం ఒక అడుగు ముందుకు వేసి 36 గంటలు దీక్షను చేస్తున్న గౌస్ పీర్కు ఆప్ కి ఆవాజ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్ కీ అవాజ్ జిల్లా అధ్యక్షులు షాజహాన్ జిల్లా కార్యదర్శి సయ్యద్ మహబూబ్ సాహెబ్ జిల్లా నాయకులు ఆబిద్ హుస్సేన్ రఫీ సుభగతుల్లా షేక్ షా రమణ కరిముల్లా పాల్గొన్నారు.

# వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్యలపై దృష్టి పెట్టాలి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలంలోని గ్రామాల లో వేసవికాలంలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం ఆయన మండల పరిషత్ సభా భవనంలో పంచాయతీ కార్య దర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దీవస్,పీ ఫోర్ సర్వే తదితర వాటిపై ఎంపీడీవో సమీక్ష నిర్వహించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు.కార్యక్రమంలో హౌసింగ్ డిఈ రమేష్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ సుధీర్,హౌసింగ్ ఏఈ నాగజ్యోతి, ఇంచార్జ్ విస్తరణ అధికారి ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో వేలం పాట

## ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానము లో దేవస్థాన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యములో వివిధ రకాల వేలం పాటలు నిర్వహించారు. ఇందులో 2025 సం.2026 సంవత్సరానికి గాను వేలం పాటలో వేశారు. కనుమ పోలేరమ్మ అమ్మవారి దేవ స్థానం దగ్గర టెంకాయలు అమ్ముకొను హక్కునకు గాను తిప్పన పోల నాయుడు 362000(పాత వేలం పాట 321000) దక్కించుకున్నారు, అలాగే కనుమ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొను హక్కును బోలా శ్రీనివాసులు 190000(పాత వేలం పాట 181000) దక్కించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన వసతి బవణముల ప్రాంగణంలో మరుగుదొడ్లు శుభ్రపరచు హక్కును సోమిరెడ్డిపల్లె చెన్నకేశవలు 506000 (పాత వేలం పాట 282000) దక్కించుకున్నారు. బ్రహ్మంగారి ఫార్క్ వెలుపల ఉన్న మరుగు దొడ్లు శుభ్రపరచు హక్కును డి చెన్నకేశవులు 240000 (పాత వేలం పాట 232000) దక్కించుకున్నారు. గోవిందమాంబ, వీరబ్రహ్మేంద్ర సదనం దగ్గర ఉన్న మరుగు దొడ్లు సుబ్రపరచు హక్కును మామిడి గురయ్య 240000(పాత వేలం పాట 150000) దక్కించుకున్నారు. అలాగే స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తుల పాదరక్షలు భద్రపరచు (చెప్పుల స్టాండ్) హక్కును బాలాజి 177000(పాత వేలం పాట 155000) దక్కించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన వసతి భవనాలు మరియు కళ్యాణ కట్ట ప్రాంగణం లో ఉన్న విశ్రాంతి భవనం (దార్మెంటరి) శుభ్రపరచు హక్కును హరి విష్ణు 180000 కు దక్కించుకున్నారు... ఈ సందర్భముగా ఫిట్ పర్సన్ శంకర్ బాలాజి మాట్లాడుతూ వేలంపాట మొత్తంలో సగం డబ్బులు వెంటనే చెల్లించాలని తెలిపారు. వేలం పాటలు దక్కించుకున్న ప్రతి ఒక్కరూ దేవస్థాన యాజమాన్యం నిర్ణయించిన రేట్లు మాత్రమే తీసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అన్నారు.





# మోసపోయిన బాధితులకు న్యాయం చేయాలి: డివైఎఫ్ఐ

జమ్మలమడుగు మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం సంస్థ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసిన కడపకు చెందిన ఆది రవికుమార్ పై చర్యలు తీసుకొని,డబ్బులు కట్టిన ఆరు లక్షల రూపాయలు రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం బాధితులతో కలిసి కడప కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ కడప జిల్లా లో ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో సిసిడిఓ (కెరీర్ కౌన్సిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ )ఉద్యోగం పేరుతో కడప కు చెందిన ఆది రవికుమార్ అనే వ్యక్తి జిల్లా లో భాదితులు వద్ద ఒక్కొక్కరి వద్ద నాలుగు లక్షల నుండి ఆరు లక్షల వరకు డబ్బులు వసూలు చేశాడు అన్నారు. ఇలా మొత్తం జిల్లాలో 21 మంది దగ్గర డబ్బులు వసూలు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ కాలేజీలలో ప్రిన్సిపల్స్ కు,ఆర్జేడీ, డీఈవి వో అధికారులకు సైతం ఫేక్ మెయిల్స్ పంపి ఉద్యోగాలు అపాయింట్మెంట్ లెటర్ లు పంపి అధికారులను మోసం చేశాడు అన్నారు. బాధిత నిరుద్యోగులు మూడు నెలలు ఉద్యోగం చేసిన తర్వాత అధికారులు ఫేక్ ఉద్యోగాలు అని తెలిసి వారిని తొలగించారు అన్నారు.భాదితులు మోసపోయామని తెలిసి ఆది రవికుమార్ ను తాము కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే నెలల తరబడి తిప్పుకుంటూ చివరికి భాదితులు ను బెదిరించడం జరుగుతున్నదని అన్నారు.మోసపోయిన భాదితులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేక ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారులు సైతం బాధితులను ఉద్యోగాలు చేర్చుకునే ముందు ఇది నకిలీనా ప్రభుత్వార్డర అని కనీసం తెలుసుకోకుండా వాళ్లు కూడా వీళ్ళని చేర్చుకోవడం ద్వారా బాధితులు తీవ్ర గందరగోళానికి అయోమయానికి గురయ్యారన్నారు. కావున



మోసపోయిన బాధితులకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన కడపకు చెందిన ఆది రవికుమార్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకొని డబ్బులు ఆరు లక్షల రూపాయలు తిరిగి రికవరీ చేయించి మరొకరికి ఇటువంటి అన్యాయం చేరుకోకుండా ఉండాలంటే అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేవలం కడప జిల్లాలో మాత్రమే కాదని మొత్తం రాష్ట్రంలో 325 మంది ఇదే బాధితులు ఇటువంటి నకిలీ ఏజెంట్ల ద్వారా మోసపోయి ఉద్యోగాలు చేస్తున్నారని వీటన్నింటి పైన ప్రభుత్వ అధికారులు తనిఖీలు నిర్వహించి బాధిత ఏజెంట్ల పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమం లో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయ్ నగర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ సభ్యులు వంశీ బాధితులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే మదర్ తెరెసా ఫౌండేషన్ లక్ష్యం

## ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ మహిళల సాధికారతే మదర్ తెరిసా ఫౌండేషన్ యొక్క లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి తెలిపారు. పోరుమామిళ్లలో ఉన్నటువంటి మదర్ తెరిసా ఫౌండేషన్ ద్వారా పేదల కొరకు అనాధాశ్రమం, హాస్పిటల్,5 రూపాయలకే భోజనం క్యాంటీన్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో కార్యక్రమాలతో సమాజ సేవలో వినూత్న శైలిలో ముందుకెళ్తున్న మదర్ థెరెసా ఫౌండేషన్ మరో అడుగు ముందుకేసి మహిళల సాధికారత కోసం ఆరు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసి, 20 మంది మహిళలకు చేయూతనిచ్చేందుకు శ్రీకారం చుట్టింది. ఈ టైలరింగ్ సెంటర్ ను సోమవారం చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ థెరెసా ఫౌండేషన్ యాజమాన్యం చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ఆరోగ్య రాణి, గిరి ప్రణీత్ రెడ్డి, డాక్టర్ అమితారెడ్డి, మాజీ ఎంపిటిసి రోజిలమ్మను లను అభినందిస్తూ మహిళలు ఈ సెంటర్ ను సద్వినియోగం చేసుకొని తగిన శిక్షణ పొంది ఆరు నెలల తర్వాత ఫౌండేషన్ వారి నుండి ఉచితంగా కుట్టు మిషన్ అందుకొని జీవనం సాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, డాక్టర్ మౌనిక రెడ్డి, పాలకొలను రామసుబ్బారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చాపాటి నారాయణరెడ్డి, రుద్రవరం ప్రసాద్, బాలుడు, తులసి సురేష్, మహబూబ్ పిరా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో పొగడ్తలు తప్ప ఒరిగిందేమీ లేదు : ఐద్వా

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఐద్వాసంఘం,రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర బడ్జెట్ పొగడ్తలు తప్ప ప్రజలకు ఏమాత్రం లాభసాటి కాదని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు, ఐద్వాసంఘం జిల్లా కార్యదర్శి గౌసియబేగం, రైతు సంఘం జిల్లా నాయకులు పూసపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ 2025 -2026 రాష్ట్ర బడ్జెట్లో గత ప్రభుత్వంపై నిందలు, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడుపై పొగడ్తలు మినహా ఏమీ లేదని వారు ప్రసాదు ఎద్దేవ చేశారు .రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రులు పయ్యావుల కేశవులు ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు గారిడిగా ఉందన్నారు. లోబడ్జెట్ ,క్యాపిటల్ బడ్జెట్ కు ఆదాయం వనరులు ఎక్కడి నుంచి వస్తాయో స్పష్టంగా ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు ప్రజలకు స్పష్టంగా ఈ బడ్జెట్ లో కనబరచలేదని పేర్కొన్నారు. మూడు లక్షల ఇరవై రెండు వేల 359 కోట్లతో రాష్ట్ర బడ్జెట్ గొప్పగా ప్రవేశపెట్టారని వారు విమర్శించారు. లోటు బడ్జెట్ 79వేల 926కోట్లగా ఉందని తెలిపారు. ఇది ఇంకా ఎక్కువగా ఉండడానికి కూడా అవకాశం ఉంటుందని వారు అన్నారు. ఈ లోటును ఎలా పూడుస్తారో ఆదాయ వనరులు వివరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలపాలన్నారు. అయితే ఆదాయ వనరులు వివరాలు ఇక్కడ చెప్పలేదని వారు తెలిపారు. ఈరోజు చూస్తే ఇంటి పన్నులు విద్యుత్ పన్నులు అరియర్స్ పేరుతో సామాన్య ప్రజలపై నూటికి నూరు శాతం అదనంగా వేశారని వారు అన్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కొన్ని పథకాల అమలు కోసం కేటాయింపులు చేస్తామన్నారే తప్ప జీతాల కోసం పనిచేస్తున్న కార్మికులకు చోటు ఇవ్వలేదని వాపోయారు. రాష్ట్రంలో లక్షలాదిమంది కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు మినిమంటైంస్కేల్ ఉద్యోగాలు పర్మనెంట్ అవుతాయని పెట్టుకున్న ఆశలన్నీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నీళ్లు చెల్లిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు.



మహిళలపై దాడులు అరికట్టాలని, మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలన్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని గ్రామీణ ప్రాంతంలో బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. ఈ బడ్జెట్లో కడప స్టీల్ ప్లాంట్ కు బడ్జెట్ ఊసే లేదన్నారు. నిరుద్యోగ భృతి కల్పించలేదని, రైతులకు అన్నదాత సుఖీభవ రైతులకు పెట్టుబడి సహాయం క్రింద 20,000 అమలు చేయాలని తెలిపారు. నేషనల్ హైవే విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం చెల్లించాలని, పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరులో అవినీతిని అరికట్టాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కుందూ నది లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి బ్రహ్మ సాగర్ నీటి తరలించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పోలు.నరసింహ, రవి, గురయ్య, ఐద్వా సంఘం మండల నాయకురాలు బీబీ,మేరీ, ఓలమ్మ వెంకటలక్ష్మమ్మ వెంకటసుబ్బమ్మ కొండమ్మ దస్తగిరమ్మ, రైతు సంఘాల నాయకులు, సిఐటియు, ఐద్వా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పంచలింగాల కోనలో వైయస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల మండల పరిధిలోని మల్లికార్జునపురంలోని పంచలింగాల కోనలో సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మల్లికార్జునపురం లోని ఎర్రబల్ల చెరువు దగ్గర కొండ గుహల్లో వెలసిన పంచ లింగాల కోన శివాలయమునకు ఆ గ్రామ ప్రజలకు పిలుపుమేరకు పరమశివుని దర్శనం కోసం పులివెందుల మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనో రెడ్డి పులివెందుల మున్సిపల్ చైర్మన్ వలెపు వరప్రసాద్ పట్టణ కన్వీనర్ హాలు గంగాధర్ రెడ్డి కొత్తపల్లి మల్లికార్జునపురం గ్రామస్తులు ప్రసాదు ఇతర వైసీపీ నాయకులు దేవుని దర్శనం చేసుకుని పులివెందుల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరూ బాగుండాలని ఆ పరమశివుని పూజించి దేవుని వేడుకున్నారు కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గ్రామ దత్తత కార్యక్రమం

## కౌమారదశ బాలికలకు రక్తహీనత నివారణ అవగాహనా

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా "కౌమారదశ బాలికలకు రక్తహీనత నివారణ అవగాహనా కార్యక్రమం" సోమవారం మర్చి 3 న బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యాపకురాలు అరుణ రక్తహీనత నివారణ గురించి సుదీర్ఘంగా ప్రసంగించారు. ముఖ్యంగా బాలికలలో ఐరన్, హెమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉండటం వలన కళ్ళు తిరిగిపడిపోవటం, అలసటరావటం మొదలగు ఆరోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు, డ్రై ఫ్రూట్స్ లో ఐరన్ పోషకాలు పుష్కలంగా ఉంటాయి కనుక బాలికలు వాటిని రోజు వారి ఆహారంలో తప్పని సరిగా తీసుకోవటం ద్వారా రక్తహీనత నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మారతమ్మ, కళాశాల విద్యార్థులు భాస్కర్, గిరీష్ పాల్గొన్నారు.





# కళాశాల ప్రహారి గోడకుకన్నాలు

## కంపుకంపుగా కాలేజీ మైదానం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానం ప్రహరీ గోడకు రెండు చోట్ల పగలగొట్టి ఉన్నారు. పగలగొట్టిన ప్రదేశం నుండి ఆవులు, పందులు, కుక్కలు కళాశాల మైదానంలో కి వచ్చి మల విసర్జన చేయడం వలన మైదానం కంపుగా కంపుగా తయారైంది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం మైదానంలో పదుల సంఖ్యలో యువకులు, వృద్ధులు వాకింగ్, వ్యాయామం చేస్తూ ఉంటారు. మైదానం అంతా మలవిసర్జనతో నిండి ఉండడం వలన పిల్లలు పెద్దలు క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడలు ఆడాలంటే భయపడుతున్నారు. ఈ మైదానము కడప జిల్లాలోనే పేరు మోసిన మైదానంగా పెద్దలు చెబుతారు. మిలటరీ, పోలీస్ సెలక్షన్లు పడ్డప్పుడు యువకులు ఈ మైదానంలో రన్నింగ్, షార్ట్ పుట్, జావలిన్ త్రో, హై జంప్, లాంగ్ జంప్ మొదలైనవి ప్రాక్టీస్ చేస్తూ ఉంటారు. ఈ మైదానంలో అప్పుడప్పుడు స్పోర్ట్స్ మీట్ మరియు గేమ్స్ జరుగుతూ ఉంటాయి. మైదానము అన్ని విధాల అందరికీ సౌకర్యంగా ఉండడం వల్ల ఈ మైదానంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ చక్కగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ మైదానంలో ప్రాక్టీస్ చేసి ఉద్యోగాలు పొందిన వారు ఉన్న స్థానాల్లో ఉన్నారు. ప్రస్తుతం మైదానం పరిస్థితి చూసి వ్యాయామం చేయాలన్న అలాగే గేమ్స్ ఆడాలన్న ఇక్కడ ఆడ లేక వేరేచోటికి వెళ్లాల్సి వస్తుందని యువత చెబుతున్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తున్నప్పుడు ఎవరైనను కూడా ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ ప్రభుత్వ ఆస్తిని ఇలా ధ్వంసం చేస్తున్న వారిపై కళాశాల వారు నిఘా ఉంచి పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేస్తే ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటాయని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ జూనియర్ కళాశాల వారు స్పందించి ప్రహరీ గోడను నిర్మిస్తారో లేదో వేచి చూద్దాం!

# సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలి

## సీఐ సురేష్ రెడ్డి




వేంపల్లె మేజర్ న్యూస్:విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులకు క్రీడలు మరియు వ్యాయామం, శారీరిక మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని వివరించారు. రోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామంతో పాటు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. అంతేకాకుండా మీ భవిష్యత్తును మెరుగుపరిచేందుకు క్రమశిక్షణతో చదివి అటు పాఠశాలకు తల్లిదండ్రులకు గర్వించేలా మంచి ప్రవర్తనతో విజయాలు సాధించాలని తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పరస్పర గౌరవం చదువుపై దృష్టి పెడితే వారి భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవచ్చునని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆట పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేకంగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, ఎస్సై తిరుపాల్ నాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



చెన్నూరు మేజర్ న్యూస్ : మండలంలోని శివాలపల్లి గ్రామ పంచాయతీలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు పశు వైద్యులు జె.ఎర్రపు రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య సహాయకులు టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పశువులకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు.గాలికుంటు వ్యాధి బారిన పడిన పశువుల్లో వైరస్ ద్వారా వ్యాప్తి చెంది వ్యాధి సోకిన పశువులు బలహీన పడడం,104-108 డిగ్రీల జ్వరంతో నోరు,నాలుక వద్ద బొబ్బలు ఏర్పడి మేత మేయకపోవడం,చొంగ కార్చడం, గిత్తలు మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు చూపిస్తాయన్నారు. పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం,చూడి పశువులు ఈసుకుపోవడం ఎద్దులలో పని సామర్థ్యం తగ్గడం జరుగుతాయి.4 నెలల వయస్సు దాటిన ప్రతీ పశువులకు టీకాలు వేయించాలి.కావున ఈ అవకాశాన్ని పాడి రైతులందరూ తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏహెచ్ ఏలు హరిత,రవి,జీవన్ పాల్గొన్నారు.




# వాహనాలు తనిఖీ

## ట్రాఫిక్ సిఐ హాజ్ వలి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణ పరిధి లోని పలు ప్రాంతాలలో సోమవారం ట్రాఫిక్ సిఐ హాజ్ వలి తన సిబ్బందితో ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రికార్డుల ను ప్రతి ఒక్కరు దగ్గర ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రతి ఒక్కరూ చట్టబద్ధమైన నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని సూచనలు సలహాలు అందిస్తూ, పట్టణంలోని వాహనాలకు రికార్డు లేని వారికి జరిమానాలు విధించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మైనారిటీ గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఆహ్వానం

వేంపల్లె మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి సుగుణమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో 80 సీట్లు 6, 7, 8 తరగతిలో మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ద్వారా సెలెక్ట్ అయిన విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశం పొందగలరని తెలియజేశారు. కావున మైనార్టీ బాలికలు %https://aprs.apcfss.in% ద్వారా ఈనెల 31వ తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు మాత్రమే పాఠశాలలో ప్రవేశానికి అర్హులని తెలియజేశారు.



# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

## బాల్య వివాహాలు చేస్తే కఠిన కారాగార శిక్ష

పులివెందుల అర్బన్ మేజర్న్యూస్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సోమవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని భాకారాపురం సచివాలయం పరిధిలో బాల్య వివాహాలను అరికట్టాలి అనే అంశం గురించి క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. బాల్య వివా హాలు చట్టరీత్య నేరం. బాల్య వివాహం చేస్తే కఠిన కారాగార శిక్ష ,మరియు జరిమానా విధించబడును.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ పాస్టర్లు ఎజ్రా సంతోష్, ముస్లిం మైనార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మత పెద్ద అజ్మతుల్ల, సచివాలయం సిబ్బంది,స్కూల్ టీచర్లు,విద్యార్థులు, అంగన్వాడీ కార్యర్తలు పాల్గొన్నారు

# అరాకొర నిధులతో యూనివర్సిటీలను అటకెక్కించిన రాష్ట్ర బడ్జెట్

## అభిలాష్ ఏబీవీపీ నాయకులు



కలసపాడు మేజర్ న్యూస్ : 2025-26 వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 10.64% మాత్రమే కేటాయించడం చూస్తే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వానికి విద్యారంగంపై ఎంత మాత్రం ధ్యాస ఉందో అర్థమవుతుందని ఏబీవీపీ నాయకులు అభిలాష్ అన్నారు.ఈ సంవత్సరం విద్యాశాఖకు 34,312 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది.ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ...మొత్తం 3,22,359 కోట్లకు గాను విద్యా శాఖకు కేవలం 34,312 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని ఎబివిపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అదేవిధంగా ఉన్నత విద్యకు కూడా కేవలం రూ 2,506 కోట్ల కేటాయిస్తే అందులో కనీసం విశ్వవిద్యాలయాల్లో జీతాలు మరియు పెన్షన్లకు కూడా సరిపోనటువంటి బడ్జెట్ ను ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిం దన్నారు. బడ్జెట్ లో కనీసం 15% అయినా విద్యాశాఖకు కేటాయించకుండా విద్యారంగాన్ని పురుద్ధరిస్తాం. విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుడతాం.ఉన్నత విద్యలో రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తునామని ప్రగల్భాలు పలికే విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ మరొక్కసారి ఆత్మపరిశిలన చేసుకోవాలని ఏబీవీపీ భావిస్తుందన్నారు.ఈ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.జాబ్ క్యాలెండర్ ప్రస్తావనే లేదు.ఇలాగే జరిగితే ఏబీవీపీ ఉద్యమానికి పిలుపునిచ్చి విద్యార్థులను,యువతను కదిలించి ఉద్యమ బాట పట్టేలా చేస్తామని ఎబివిపి హెచ్చరిస్తుందన్నారు.

# మండల ఉపాధ్యక్షుడు గురయ్యను పరామర్శించిన బిజెపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం అగ్రహారంలో నున్న బిజెపి మండల ఉపాధ్యక్షుడు కష్యం గురయ్య అనారోగ్యానికి గురై కడప హాస్పిటల్ నందు చికిత్స పొంది ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని బిజెపి మండల అధ్యక్షుడు నారిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారోజు రమణాచారి, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లంశెట్టి పండరి, బిజెపి మండల నాయకులు. వంకదారి జయరాం, శ్రీనివాసులు రెడ్డి. పోకల బ్రహ్మయ్య. డి మోహన్ రెడ్డి. కందుకూరి చెన్నయ్య పరామర్శించి సమస్యలు అడిగి, పార్టీ అండదండలు ఉంటాయని ధైర్యం చెప్పడం జరిగింది.

# బాల్య వివాహాల నిర్మూలనకు ఏకమవుదాం.!

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి







బద్వేల్ మేజర్ న్యూస్. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరి బాధ్యతగా ఏకమై నిర్మూలిద్దామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మహిళ దినోత్సవం కు అనుబంధంగా సోమవారంబద్వేల్ పురపాలక సంఘం కార్యాలయము నందు బాల్య వివాహాల నిర్మూలన అనే అంశం పైన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలియని చిన్నారులకు వారితల్లిదండ్రులు భారమై వారి వయస్సు పరిమితి చెందకముందే వివాహాలు చేయడం వల్ల వారికి ఆరోగ్యపరంగా అనారోగ్యాలకు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చుట్టుపక్కల ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న విషయం తెలిసిన వెంటనే వివాహం జరిగే ప్రదేశం లోకి వెళ్లి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం మహిళలు కొవ్వొత్తులతో ప్రధాన రహదారుల వెంబడి భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం నాలుగు కూడలి నందు మహిళలచే బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞచేయించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, బద్వేల్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీ దేవి,సూపర్వైజర్లు ,మహిళ కార్యదర్శులు, ఆశావర్కర్స్ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు నోటీసులు



చెన్నూరు మేజర్ న్యూస్ : ప్రభుత్వ అమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే శాఖపరమైన చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శి శివ కుమార్ తెలిపారు. చెన్నూరు గ్రామ పంచాయతీలోని ఖిల్లా మసీదులో అనుమతి లేని కట్టడాల నిర్మాణాల నిలుపుదల చేయాలనీ చెన్నూరు గ్రామ పంచాయతీ సిబ్బంది ఖిల్లా మసీదు కమిటీ వారికి నోటీసులు జారీ చేశామని తెలిపారు. నాగేశ్వర స్వామి ఆలయ కమిటీకి ఆలయం ఎదురుగా ఉన్న రోడ్డు వెంబడి మురికి కాలువల పైన నిర్మాణాలను తొలగింపు చేయాలనీ ఆలయంతో పాటు మరో 8 మంది ఇంటి యజమానులకు నోటీసులు జారీ చేచేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# 50ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇవ్వాలి

## కమిటీలతో కాలక్షేపం చేయొద్దు విజయజ్యోతి




కడప మేజర్ న్యూస్ బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి కమిటీలతో కాలక్షేపం చేయొదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ప్రకారం బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు రూ.4000 రూపాయలు పెన్షన్ ఇస్తామన్నారు కానీ ఇంతవరకు అమలు చేయలేదన్నారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తెస్తామన్నారు కానీ ఇంతవరకు అటువంటి కార్యక్రమం చేయలేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు అధికారంలోకి వచ్చి దాదాపు 9 నెలలు అయిపోతుంది ఇంతవరకు అటువంటి ప్రణాళిక ఏమీ లేదని విజయ జ్యోతి ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి,13వ తేదీ, జీవో నెంబర్ 16 విడుదల చేస్తూ బీసీ సబ్ ప్లాన్ కింద సంక్షేమ పథకాలు అమలకు కమిటీ వేసి కాలయాపనకు నాంది పలికారు అన్నారు.కాబట్టి ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం బిసి డిక్లరేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో సిటీ అధ్యక్షులు ఆఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య, పి.డి. సంజయ్ కాంత, మైనుద్దీన్, మామిళ్ళ బాబు, రఫీక్ ఖాన్, హమీద్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం ఇవ్వలేదంటున్న మురారి చింతల గ్రామస్తులు

లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని మురారి చింతల గ్రామంలో రేషన్ బియ్యం ఇవ్వలేదంటున్న గ్రామస్తులు డీలర్ దగ్గరికి రేషన్ బియ్యం కోసం గ్రామస్తులు వెళితే రేషన్ బియ్యం అయిపోయినాయి. అన్నాడు రేషన్ కార్డ్ నా దగ్గర ఉంచండి వచ్చే నెల రేషన్ ఇస్తాను అంటున్న డీలర్ వైఏపీ కార్డులకు 35 కేజీల రేషన్ బియ్యం, రెండు ప్యాకెట్లు చక్కెర ఇవ్వాలి వైఏపీ కార్డులకు మాత్రం అర్ధకేజీ చక్కర 6, రూపాయల 50 పైసలు మాత్రమే రెండు ప్యాకెట్లు కలిపి 13 రూపాయలు మాత్రమే ఇక్కడ మాత్రం ఒక ప్యాకెట్ చక్కెర ఇస్తారు. ప్యాకెట్ ధర 20 రూపాయలు తీసుకుంటారు. అంటున్న ఆ గ్రామ ప్రజలు 2/3/2025 అనగా ఆదివారం 9:30 నుండి 10:30 సమ యం లో రెండు ప్యాకెట్లు బియ్యం కూడా అమ్మేనట్టు గ్రామస్తులు తెలిపారు. రెండు నెలల నుంచి కంది బేడలు కూడా ఇవ్వడం లేదు,అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా చూచి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేషన్ బియ్యం మరియు చక్కెర కంది బేడలు ఇలాంటివి ప్రభుత్వం ఇచ్చే ధరలకు మాత్రమే ప్రజలకు అందించేలా కట్టదిట్టమైన చర్యలు తీసు కోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# ఆరోగ్యప్రదాయిని దానిమ్మ

## జ్ఞాపకశక్తిని పెంచే దానిమ్మ పండు




పులివెందుల మేజర్ న్యూస్ పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి దానిమ్మ రసం తీసుకోవడంతో ఆరోగ్యానికి కి మేలు చేస్తుంది. ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా జబ్బులు అంత తేలికగా దరిచేరవు. అందుకే.. వైద్యులు పండ్లను తినాలని చెబుతుంటారు. అల్జీమర్స్ వ్యాధి రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దీనిసూచిస్తుంటారు. ఎందుకంటే. పండ్లలో పోషకాలతోపాటు వ్యాధులను విత్తనాలు అల్జీమర్స్ వ్యాధి అభివృద్ధిని నిరోధిస్తాయి. ఇంకా జ్ఞాపకక్తిని నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి ఫండ్లలో దానిమ్మ ఒకటి .దానిమ్మ పండు చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. పండ్లు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. రెగ్యులర్ పండ్లు తినేవారికి జబ్బులు అంత తేలికగా దరిచేరువు. అందుకే వైద్యులు పండ్లను తినాలని, సూచిస్తుంటారు. ఎందుకంటే, పండ్లలో పోషకలతోపాటువ్యాధులను నివారించే లక్షణాలను కలిగి ఉంటాయి. అలాంటి పండ్లలో దానిమ్మ ఒకటి.. దానిమ్మ పండు. చాలా రుచిగా, తీపిగా ఉంటుంది. ఇది అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగ పడుతుంది. రక్తహీనత, పలు సమస్యల నివారణకు దానిమ్మపండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ ప పండులో విటమిన్ సి.టి ఉంటాయి. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, ఫానరస్, సెలీనియం, జింక్ పుష్కలంగా ఉన్నాయి. అయితేదానిమ్మ పండు తినడం వల్ల కలిగే ప్రయో జ నాలతో పాటు, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి.



దానిమ్మలో యాంటీ అక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇతర పండ్ల రసాల కంటే దానిమ్మ రసంలో ఎక్కువ యాంటీ ఆక్సిడిపట్లు ఉంటాయి. ఇది! కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది, క్యాన్సర్ రాకుండా ఉండాలంటే దానిమ్మపండు తినాలి. దానిమ్మ రసం క్యాన్సర్తో బాధపడే వారికి మేలు చేస్తుంది. ప్రొస్టేట్ క్యాన్సర్ కణాలను నిరోధించడానికి బలపరుస్తాయి. దానిమ్మ రసం పేగు మంటను తగ్గించడం ద్వారా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. విరేచనాల సమస్య ఉంటే, దానిమ్మరసం తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. కీళ్ల (నొప్పులు, నొప్పి, ఇతర రకాల ఆర్థరైటిస్లకు దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ గుండె జబ్బులకు కూడా మేలు చేస్తుంది. రక్తపోటు రోగులకు కూడా. దానిమ్మ రసం ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహం ఉన్న వారు సైతం దానిమ్మ రసాన్ని తీసుకోవచ్చు. దానిమ్మ రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. దానిమ్మ తినడం వల్ల కలిగే నష్టాలు తక్కువ రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారు దానిమ్మ రసాన్ని తక్కువ మోతాదులో తీసుకోవాలి. విరేచనాలు అయ్యే సమయంలో కూడా. దానిమ్మ రసం తాగకూరదు. చర్మానికి దానిమ్మ ర సన్నీ రాసుకుంటే చాలా మందికి దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటుంది. దానిమ్మ ఎక్కువగా తీసుకుంటే.. మీ జీర్ణశయాంతర ప్రేగులను చికాకుపెడుతుంది.. ఇది జీర్ణ వ్యవస్థను అడ్డుకుంటుంది. దానిమ్మను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో వికారం, వాంతులు, కడుపునొప్పి, మలబద్ధకం లేదా విరేచనాలు సంభవించవచ్చు.



## మహిళా దినోత్సవ వారోత్సవాలు

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని ముద్దనూరు సిఐ దస్తగిరి, ఎస్సై మైనుద్దీన్ లు తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లోని బాలికలకు ఈ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందన్నారు.